# ఘనంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు

**- స్వగామమైన కోర్విపల్లిలోని దేవాయలయంలో హెూమం నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**

**-ఎంసిహెచ్ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం**





మెదక్,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ జన్మదినోత్సవాని పురస్కరించుకోని శుక్రవారం మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, మైనం పల్లి ట్రస్ట్ అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన కోర్విపల్లి లోని దేవాలయంలో ఎమ్మెల్యే రోహిత్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే హన్మంత రావు దంపతులు హెూమం నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ ను కట్ చేశారు. అనంతరం మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రామాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వెల్కంబోర్డు దగ్గరలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మెదక్ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి తో పాటు అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధి లో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, అవారి శేఖర్, సమి, నిఖిల్, గోదల సాయి, మెంగని విజయలక్ష్మి, జ్యోతి కృష్ణ, హరిత, బట్టి సులోచన, స్వరూప, సుభాష్ చంద్ర బోస్, మన్సుర్ అలీ, ఉమర్, వేణు, మాయ శ్రీను, నరేష్, బాని, గాడి రమేష్, మంగ రమేష్, లింగోజి, ప్రవీణ్, భూపతి రాజు, సత్యం, గూడూరి అరవింద్ గౌడ్, గూడూరి శంకర్ గౌడ్, ప్రభాకర్, భూపతి, మహిపాల్, బోయిని కిషన్, దేవుల, లక్కరు శ్రీనివాస్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

# అకాల వర్షం తో తడిసి ముద్దైన వడ్లు




హత్నూర,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : ఆరుగాలం కష్టంచి పండించిన వారి ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దయినాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల, దౌల్తాబాద్, రెడ్డి ఖానాపూర్, చింతల్ చెరువు, వడ్డేపల్లి, పలు గ్రామాల్లో రైతులు వరి ధాన్యాన్ని కోసి కళ్ళల్లో ఆరబెట్టే సమయంలో వర్షం రావడంతో వరి ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు ఏర్పడి వర్షం కురవడంతో ఏమి చేయాలో అర్థం కాక తాడిపత్రిలు కప్పిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి వర్షపు నీటిలో కొట్టుకుపోయాయని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనలు పెడుతుంటే నష్టపోయేది మాత్రం రైతులేనని అది దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం స్పందించి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

---

# దళారి వ్యాపారుల నుండి మోసపోకుండా ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వైస్ చైర్మన్ సామల దయాకర్ రెడ్డి**




గుమ్మడిదల,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : దళారి వ్యాపారుల నుండి మోసపోకుండా ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని రాంరెడ్డి బాయ్, గుమ్మడిదల, నల్లవల్లి, అన్నారం, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సన్న రకం వడ్లకు ప్రభుత్వ మద్దతు ధర 2320 పాటు 500 రూపాయల బోనస్ దొడ్డు రకం ధాన్యంకు 2300 ఇవ్వనున్నట్లు తెలిపారు రైతులు దళారి వ్యవస్థను ఆశ్రయించకుండా మండలంలోని వ్యవసాయ రైతాంగం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, పటాన్చెరు ఏడిఏ మనోహర, మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు, డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు, ఏఈఓ ఎస్ ప్రణవి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్స్ జయశంకర్ గౌడ్, డి శ్రీనివాస్, ఎర్రోళ్ల నర్సయ్య, లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు పి మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, మద్ది ప్రతాప్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, మద్ది నరసింహారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, కుమార్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, చిమ్ముల నరసింహారెడ్డి, బాలకృష్ణ గౌడ్, పెంటా రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు ఇప్ప రాంరెడ్డి, ఎండి హుస్సేన్ పిఎసిఎస్ సిఈవో లక్ష్మణ్ నాయక్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చెయ్యాలి

**- దౌల్తాబాద్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అజ్మత్ అలీ (అజ్జు)**



హత్నూర,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ దౌల్తాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు అజ్మత్ అలీ (అజ్జ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు కొబ్బరికాయలు కొట్టడమేన ఐకెపి పిఎసిఎస్ సెంట్రర్లలో కుప్పలు కుప్పలుగా ధాన్యపురాసులు పేరుకపోయి అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవరించడం సరైన కాదని ఆయన ప్రభుత్వం పై మండిపడ్డారు.ఐకెపి సెంటర్ల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కోసం ఎదురు చూస్తూ ఉంటే కేవలం ప్రారంభోత్సవాలు కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకుంటున్నారు. ధాన్యం తరలించడం కోసం ఒక పాలసీ విధివిధానాలు రూపొందించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. దొడ్డు వడ్ల కు కూడా బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేనియెడల రైతుల పక్షాన నిలబడి ఆందోళన చేయడానికి కూడా వెనకాడది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

---

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కేజీబీవీ పాఠశాల

**- పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిర**




పుల్కల్,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కాకుండా నాణ్యమైన భోజనం విద్యతో పాటు క్రీడల్లో సైతం తమ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ముందంజలో ఉన్నారన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులను చూసుకుంటున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా అన్నారు. కావున విద్యార్థినీలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని వారన్నారు. ఏ మండలంలో లేని విధంగా తమ పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటు చదువులో అటు క్రీడల్లో ముందంజలో ఉన్నారన్నారు. విద్యార్థులకు అత్లధాకారమైన వాతావరణంలో తమ పాఠశాల ఆవరణలో పచ్చని చెట్ల మధ్యన తమ భవనం ఉండడంతో విద్యార్థులకు మంచి వాతావరణం స్వచ్ఛమైన గాలి అందడంతో పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ చెట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కావున తమ పాఠశాలలో చదువు కొనేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం ఎంతో సంతోష కరమైన విషయం అన్నారు.

---

# గ్రాడ్యుయేట్ పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి

**- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శివశంకరరావు**



హత్నూర,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం ప్రతి ఒకరు చేసుకోవాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బివి శివశంకరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటు నమోదు చేసుకోగలరని ఇంకా చాలామంది అభ్యర్థులు తమ ఓటు నమోదు చేసుకోలేదు అయినప్పటికీ 2021 అక్టోబర్ చివరి నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరూ ఓటు నమోదుకు అర్హులే అన్నారు. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తిరిగి ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇట్టి నమోదు ఆన్ లైన్ లో కానీ ఆఫ్ లైన్ లో గాని చేసుకోవచ్చు ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అభ్యర్థులు ముందుగా డిగ్రీ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్, ఓటర్ ఐడి జిరాక్స్ ల మీద ప్రభుత్వ గెజిటెడ్ అధికారితో సంతకం చేయించినచో అట్టి సర్టిఫికెట్ ద్వారా స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చును . అట్టివారు ఫిజికల్ గా వెరిఫికేషన్ కొరకు తహశీల్దార్ ఆఫీస్ వెళ్లాల్సిన అవసరం లేదు. గెజిటెడ్ అధికారి తో అటెస్టేడ్ లేకుండా స్కాన్ చేసినచో ఫిజికల్ వెరిఫికేషన్ కోసము స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళవలసి ఉండును. ఫిజికల్ గా నేరుగా నమోదు చేసుకునే అభ్యర్థులు ఒరిజినల్ చూపించి అక్కడే నమోదు చేసుకోగలరు. ఒకవేళ అటే స్టేషన్ కానీ దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి కూడా పరిగణలోకి తీసుకొని బిఎల్ఓ లు తర్వాత వెరిఫికేషన్ వేస్తారు. కావున మీరు సకాలంలో మీ ఓటు నమోదు చేసుకోగలరని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

---

# అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తే చర్యలు తప్పవు

**- అక్రమ మట్టి టిప్పలను సీజ్ చేసిన తహసిల్దార్ గంగాభవాని**



గుమ్మడిదల,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా కొనసాగిస్తే.. కఠిన చర్యలు తప్పవని మండల తాహసిల్దార్ గంగాభవాని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 30, 31 తేదీల్లో అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న పలు వాహనాలను స్వాధీనం చేసుకొని సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. మట్టి టిప్పర్లు ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా కొనసాగిస్తున్నారని గుర్తించి 4 టిప్పర్లను సీజ్ చేసినట్లు గుర్తించారు. అక్రమంగా మట్టి రవాణా కొనసాగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ధర్మసాగర్ గేటు వద్ద రైతుల గోస



కౌడిపల్లి,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గేటు వద్ద రైతుల గోస పట్టించుకునే నాధుడే లేడని, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపాడు. .వర్షానికి దారాలుగా కొట్టుకపోతున్న వడ్లు ఇలాంటి పనికిమాలిన ప్రభుత్వము రైతుల గోస పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ఈ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇంత అన్యాయం ఉడికట్టింది ఈ సీఎం ఏం చేస్తున్నాడు ఇంకా రైతుల గోస పట్టించుకోకుండా వ్యక్తిగత విషయాల్లో ఇన్వాల్వ్ అయి రైతులను పట్టించుకోవడంలేదని, ప్పుడికైనా ప్రజల సమస్యలు పరిష్కరించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

---

# రైతులను నాశనం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కౌడి పల్లి,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి గ్రామలలో ఇంతవరకు ఎక్కడ కూడా వడ్లు కాంట పెట్టకపోవడం చాలా బాధాకరం అని బీజేపీ కౌడిపల్లి మండలం శాఖ రాకేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకదిక్కు వర్షం రైతులను నాశనం చేస్తుంది అంటే ఇంకో పక్క ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కాంట పెట్టకుండా వాళ్ళ జీవితలతో ఆడుకుంటుందని మంది పడ్డారు. . రేపటి నుండి అన్ని గ్రామలో వడ్లు కాంట చేయకపోతే సోసైటీ లు ముట్టడి ఇస్తాము అన్ని డిమాండ్ చేశారు.

---

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..తప్పిన పెను ప్రమాదం



హత్నూర,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన చెరువు కట్టపై ఉన్న 11 కెవి విద్యుత్ తీగలతో ఒక్కసారిగా ప్రమాదం ముంచుకొచ్చింది. చెరువు గట్టు పొలాలకు వరి కోతకు హార్వెస్టర్ మిషన్ కట్ట పైనుండి వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు క్రిందకు ఉండడంతో వరి కోత యంత్రానికి తీగలు దగ్గరకు వచ్చాయి. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై కట్ట కిందికి టైరు దించగా పెను ప్రమాదం తప్పింది, కానీ యంత్రం ఒకపక్కకు జారడంతో జెసిబి లతో బయటకి లాగారు. ఇంతటి ప్రమాదానికి గల కారణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలైయిపోయేదని రైతులు, గ్రామస్తులు మండిపడ్డారు. మరో ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే 11 కెవి విద్యుత్ స్తంభాలకు ఉన్న తీగలను ఏలాంటి వాహనాలకు తగలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

---

# సీసీటీవీ ఫుటేజ్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్న సిఐ మహేష్ గౌడ్

**- పోలీస్ సిబ్బందికి ఘనంగా సన్మానించిన - బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**






సదాశివపేట,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సీసీటీవీ ఫుటేజ్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్న సిఐ మహేష్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బంది అయిన సీసీటీవీ ఫుటేజ్ ఇంచార్జ్ హెూంగార్డ్ వీరేశం, కానిస్టేబుల్ వెంకన్న గారికి ఘనంగా సన్మానించిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకానికి ఒక న్యాయవాదిగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీవై పార్టీ ఇన్చార్జిగా, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఎంపీగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమైన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, తను అనునిత్యం కమ్యూనికేషన్ జరిపే మూడు మొబైల్ ఫోన్లు కార్లో వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోవడం జరిగింది, ఇట్టి విషయంలో స్థానిక పోలీస్ కార్యాలయమును ఆశ్రయించగా సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ గారి సూచనల మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఇంచార్జ్ హెూంగార్డ్ వీరేశం మరియు కానిస్టేబుల్ వెంకన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అతి తక్కువ సమయంలో పోలీస్ ఇన్వెస్టిగేషన్ చేస్తూ బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ తరుణంలో అతి తక్కువ సమయంలోనే అనగా ఒక రోజులో మార్గమధ్యంలో తప్పిపోయిన మూడు మొబైల్ ఫోన్లను సీసీటీవీ ఫుటేజ్ ద్వారా మరియు వారి యొక్క కమ్యూనికేషన్ ద్వారా ఆచూకీ తెలుసుకొని సంబంధిత వ్యక్తుల నుండి మూడు మొబైల్ ఫోన్లను స్వీకరించి సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అందుకు సదాశివపేట పట్టణ సిఐ మహేష్ గౌడ్ గారికి, సీసీటీవీ ఫుటేజ్ ఇంచార్జ్ వీరేశం, కానిస్టేబుల్ వెంకన్న గార్లకు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పని ఏ దైవంగా భావించి తమ యొక్క విధులను కొనసాగిస్తున్న పోలీస్ సిబ్బందికి వాళ్ల యొక్క పరిజ్ఞానానికి తగ్గ ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన కార్మికులు




జహీరాబాద్,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీ ఎఫ్ ఈ ఎస్ ఐ వెంటనే జామచేయాలి అని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిలక్షంగా వ్యవహరించడం సరింది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులున్నారు.

---

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం జివో జారీ చేయడం పట్ల హర్షం

**- కెవిపిఎస్ విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితమే మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపు**
**- కెవిపిఎస్ రాష్ట ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**



సంగారెడ్డి,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ జీవో నెంబర్ 9ని అభినందనీయమని వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతుంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని సుందరయ్య భవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 9 ప్రతులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో హాస్టల్లో సర్వేలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్యాలయంముందు రాష్ట్ర సంక్షేమ భవనం కార్యాలయం ముందు ధర్నాలు చేయడం వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగిందని పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మూడు నుండి ఏడవ తరగతి వరకు ప్రస్తుతం రూపాయలు 950 నుండి 1330 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు 1100 నుండి 1540కి ఇంటర్ నుండి పిజి విద్యార్థులకు 1500 నుండి 2100 రూపాయలకు పెంచిందని డైట్, చార్జీలు, కాస్మోటిక్ చార్జెస్ బాలికలకు మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు 55 రూపాయల నుండి 175 రూపాయల వరకు ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు 75 రూపాయల నుండి 275 రూపాయల వరకు బాలురకు మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు 62 రూపాయల నుండి 150కు 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు 62 రూపాయల నుండి 200కు పెంచుతూ జీవో నెంబర్ 9 ని తీసుకురావడానికి కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు అలాగే అద్దె భవనాల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని అన్ని హంగులు ఉండే విధంగా నూతన భవనాలు నిర్మించాలని కాలేజీ విద్యార్థులకు 2000 రూపాయలు ప్యాకెట్ మనీ ప్రతినెల ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు దాసు ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు సిఐటియు నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

---

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జి ఏం అర్ ఫౌండేషన్ చైర్మన్



నారాయణఖేడ్,నవంబర్ 02 ( మెతుకు సీమ న్యూస్) : మండలంలోని రుద్రార్ గ్రామానికి చెందిన రుద్రార్ గేట్ వద్ద వీరన్న గారి సాయి భవాని టీ స్టాల్ లో లక్ష్మి పూజ కార్యక్రమానికి హాజరై దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గుబ్బపు మచ్చేందర్ జి ఏం అర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ అనంతరం చైర్మన్ ను సన్మానించిన వీరన్న వారితో పాటుగా ఏ ఏం సి మాజీ వైస్ చైర్మెన్ బాషిత్,నాగల్గిద్ద మండల తాజామాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,కంగ్టి మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం ముదిరాజ్, నారాయణఖేడ్ మండల రుద్రార్ గ్రామ తాజామాజీ సర్పంచ్ మండల మాజీ అధ్యక్షులు ప్రభాకర్,హర్షవర్ధన్ రెడ్డి, సాయి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com